క్లుప్తంగా

ఉద్యోగ విరమణ సన్మానం



నర్మెట: స్థానిక పోలీస్ ఠాణాలో సుదీర్ఘ కాలం హోంగార్డ్‌గా సేవలందించిన పుప్పాల అంజయ్య మంగళవారంతో పదవీ విరమణ పొందారు. ఈసందర్భంగా అంజయ్యను పలువురు బుధవారం సన్మానించి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. అనంతరం సీఐ మినుకూరి సాయిరమణ, ఎస్సై కన్నెబోయిన శ్రీకాంత్, సిబ్బంది శాలువాతో సత్కరించి ఆయన సేవలను అభినందించారు. హిదాయత్ అలి, రమేష్, ధనుంజయ్, ప్రవీణ్, రాజు, హమీద్ పాల్గొన్నారు.

కొలువుల భరత్‌కు..

దేవరుప్పుల: ఏ కోచింగ్ లేకుండా ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన భాషిపాక భరత్‌ను బాల్యమిత్రులు ఘనంగా సన్మానం చేశారు. బుధవారం కడవెండిలో భాషిపాక భరత్‌కు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటం జ్ఞాపికగా అందజేసి అభినందించారు.

ఎన్నికలకు సహకరించాలి

దేవరుప్పుల: దేశ పరిపాలన దక్షతకు దోహదపడే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య అన్నారు. బుధవారం మండలంలో సమస్యాత్మక గ్రామాలైన కడవెండి, ధర్మాపురం తదితర గ్రామాలను ఆయన సందర్శించి ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

పోలీసుల కవాతు

లింగాలఘణపురం: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని కుందారంలో బుధవారం పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా రఘునాథపల్లి సీఐ శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

పాలకుర్తి టౌన్: పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సీఐ మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దర్దేపల్లి, గూడోల్లగూడెం గ్రామంలో ఎస్సై సాయిప్రసన్న కుమార్, కొడకండ్ల ఎస్సై శ్రావన్ కుమార్ ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు.

వాహనాల తనిఖీ

చిల్పూరు: ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున వాహనదారులు నిబంధనలు పాటించాలని ఎస్సై ముత్యం రాజేందర్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎస్సై బుధవారం వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనాల్లో విలువైన వస్తువులు, నగదు తీసుకెళ్తే సరైన పత్రాలు కలిగి ఉండాలన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

దేవరుప్పుల: సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితులవున్నారని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. బుధవారం తొర్రూరు కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో ఆమె సమక్షంలో కోలుకొండ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

చిత్తశుద్ధిని చాటాలి

కొడకండ్ల: గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

రమేశ్‌ను గెలిపించండి

లింగాలఘణపురం: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్‌ను గెలిపించాలని ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పసుల అశోక్ కోరారు. బుధవారం మండలంలోని చీటూరు దళిత బస్తీలో బూత్ అధ్యక్షుడు వీరగోని ఆంజనేయులు, సంపత్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా అరవింద్

నర్మెట: ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వర్తించిన ఎండీ ఖాజామొహియుద్దీన్ మంగళవారం పదవీ విరమణ పొందిన విషయం విదితమే. కాగా, ఎంపీఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న బోడపాటి అరవింద్ చౌదరి ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా బుధవారం అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ఆయనను శాలువాతో సన్మానించారు.

సమసిన వివాదం



రఘునాథపల్లి: మండల కేంద్రంలో ఈ నెల 3 నుంచి 5 వరకు దుర్గామాత, శ్రీ ఎల్లమ్మ ఉత్సవాల నేపథ్యంలో బస్టాండ్ సమీపంలోని ఎల్లమ్మ ఆలయం ముందు చిరు వ్యాపారులు డబ్బాల తొలగింపు వివాదం కొలిక్కి వచ్చింది. ఉత్సవాలు ముగిసిన అనంతరం తిరిగి డబ్బాలు ఏర్పాటు చేసుకునేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆలయ కమిటీ రాత పూర్వకంగా హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా డబ్బాలు తొలగించేందుకు వ్యాపారులు అంగీకరించారు. ఎల్లమ్మ ఆలయం వద్ద బోనాలు చేసే సమయంలో స్థల సమస్య ఉన్నందున డబ్బాలను తొలగించాలని ఆలయ కమిటీ తీర్మానించింది. బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీంశర్మ రూరల్ సీఐ శ్రీనివాస్‌యాదవ్, ఎస్సై దూదిమెట్ల నరేష్‌తో కలిసి ఆలయం వద్ద చిరు వ్యాపారులు, ఆలయ కమిటీతో మాట్లాడారు. ఉత్సవాలు జరిగినన్ని రోజులు డబ్బాలు తొలగించి, తర్వాత తిరిగి ఏర్పాటు చేసుకునేలా అంగీకారం తెలిపారు.

ఘనంగా మే డే

నర్మెట: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



చిల్పూరు: లింగంపల్లిలో..



దేవరుప్పుల: కడవెండిలో..



లింగాలఘణపురంలో..



మేడేను జిల్లా వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో అనుబంధ సంఘాల నాయకులు అరుణపతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఘన్‌పూర్‌లో బైక్ ర్యాలీ చేపట్టారు. పలు గ్రామాల్లో కార్మికులను శాలువాలతో సత్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కార్మిక, కర్షక హక్కులను కాలరాస్తున్న ప్రధాని మోదీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



జనగామ: వ్యవసాయ మార్కెట్ వద్ద జెండా ఎగురవేసి నినాదాలు చేస్తున్న కార్మికులు



రఘునాథపల్లిలో..



జనగామ రూరల్: సీపీఐ కార్యాలయంలో..



స్టేషన్‌ఘన్‌పూర్: నినాదాలు చేస్తున్న నాయకులు



బచ్చన్నపేట: కార్మికులను సన్మానిస్తున్న శివకుమార్



జఫర్‌గఢ్‌లో..



తరిగొప్పులలో..



పాలకుర్తిలో..



చిల్పూరు: కొండాపూర్‌లో ..

టెన్త్‌లో సత్తా చాటిన హన్సిక

- వైకల్యం ఉన్నా..

పట్టుదలతోనే విజయ తీరాలకు..



హన్సికను అభినందిస్తున్న తల్లిదండ్రులు

జనగామ: వైకల్యం ఉందని బెంగ పడలేదు.. అందరిలో నేను ఒక్కరు అనుకున్నారు.. కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలనే పట్టుదల ఆ విద్యార్థిని పది పరీక్ష ఫలితాల్లో టాపర్‌గా నిలిచేలా చేసింది. జిల్లాలో డీఆర్డీఓలో ఏపీఎంగా పని చేస్తున్న సత్యనారాయణ, రజిత దంపతుల కుమార్తె గూడెల్లి హన్సిక పుట్టుకతోనే చెవుడు, మూగ. తన కూతురుకు వైకల్యం ఉందని మొదట్లో బాధపడ్డ తల్లిదండ్రులు..ఆ తర్వాత అందరిలో ఒక్కరు కాకుండా..సమ్‌థింగ్ స్పెషల్‌గా ఉండాలని చదువులో రాణించే విధంగా ప్రోత్సాహం అందించారు. హైదరాబాద్ బధిర స్కూల్‌లో అడ్మిషన్ ఇప్పించి.. కూతురులో ఎప్పటికప్పుడు మనోధైర్యం నింపారు. చిన్న నాటి నుంచి చదువులో రాణించిన హన్సిక.. మంగళవారం విడుదలైన పదో తరగతి వార్షిక ఫలితాల్లో 8 జీపీఏ సాధించి, వైకల్యం శరీరానికే కానీ తన పట్టుదలకు కాదని నిరూపించి నేటితరం యువతకు ఆదర్శంగా నిలిచింది. సాధారణ విద్యార్థులకు ఏ మాత్రం తీసిపోకుండా.. దివ్యాంగులు సైతం అన్ని రంగాల్లో రాణిస్తున్నారనడానికి హన్సిక ఉదాహరణ. దివ్యాంగులకు తెలుగు, హిందీ మినహాయించి గణితం, ఇంగ్లిష్, సైన్స్, సాంఘిక శాస్త్రం నాలుగు పాఠ్యాంశాలు మాత్రమే ఉంటాయి. ఇందులో హన్సిక ఉత్తమ ర్యాంకు సాధించగా, కలెక్టర్, ఇతర ప్రముఖులు ఆమెను అభినందించారు. తన కూతురు ఇంతటి ఘనత సాధించడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి



నర్మెట: ప్రచారం చేస్తున్న నాయకులు



జనగామ: 13వ వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు

నర్మెట: కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమని, పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌ను గెలిపించాలని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి కోరారు. మండలంలోని పలుగ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలతో పాటు రైతు రుణమాఫీ, తదితరాలను వివరించారు. ప్రచారంలో గద్దల రవి, ఓడపల్లి రాజు, గద్దల కుమార్, చెవుల రాజు, గద్దల యాకూబ్, తుప్పుడు రమేష్, గద్దల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

13వ వార్డులో ఇంటింటి ప్రచారం

జనగామ: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోరుతూ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 13వ వార్డులో అధ్యక్షుడు మిద్దెపాక స్టాలిన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చామలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు ఉడుగుల నర్సింగారావు, గండి దేవయ్య, గొర్రె ఉమేష్, నాగిళ్ల శ్రీనివాస్, గద్దం రాజు, సయ్యద్ జబ్బర్ ఉన్నారు.

‘కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి’

కొడకండ్ల: పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యకు భారీ మెజార్టీని అందించి సత్తాచాటాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి కోరారు. బుధవారం రామవరం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, సురేష్‌నాయక్, నాయకులు భిక్షపతి, నక్క సారయ్య, క్రాంతికుమార్‌గౌడ్ ఉన్నారు.

కావ్య గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ కోరారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.



కొడకండ్ల: కాంగ్రెస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే



రఘునాథపల్లి: మాట్లాడుతున్న జగదీశ్‌చందర్‌రెడ్డి

రఘునాథపల్లి: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపిస్తే గ్రామాలు సమగ్రాభివృద్ధి సాధిస్తాయని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్‌చందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇబ్రహీంపూర్‌లో గ్రామశాఖ అధ్యక్షుడు పోకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. నీలం యువరాజ్, చింత నరేష్, ఎండీ యాకుబ్, నాయకులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అన్నెబోయిన భిక్షపతి, అన్నం బ్రహ్మారెడ్డి, కుల్లా మోహన్‌రావు, ఎంపీటీసీలు జ్యోతి రజిత యాకయ్య, ఇల్లందుల స్రవంతి మొగిళి తదితరులు పాల్గొన్నారు.

చిల్పూరు: మండలంలో బుధవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, టీపీసీసీ కార్యదర్శి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు కావ్యను గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సురేష్, లింగారెడ్డి, రవీందర్, శ్రీధర్‌రావు ఉన్నారు.

మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్




జనగామ: ప్రచారం చేస్తున నాయకులు

నర్మెట: ప్రజలు మరోసారి బీజేపీని గెలిపించి మూడో సారి నరేంద్ర మోదీని ప్రధాన మంత్రిని చేస్తే భారత్ ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా ఎదగడం ఖాయమని బీజేపీ నియోజక వర్గ కన్వీనర్ బల్లా శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు అన్నారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారంతో పాటు కరపత్రాల పంపిణీ చేశారు. అనంతరం ప్రధాని మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి తిరిగి కమలంపువ్వు గుర్తుకే ఓటు వేసి బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు శాతెల్లి రాజు, బుచ్చాల కొంరెళ్ళి, అవినాష్, మోహన్‌బాషా పాల్గొన్నారు.

జనగామ: భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌కు మద్దతుగా పట్టణంలోని 26, 27వ వార్డుల్లో బుధవారం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా హరిశ్చంద్ర గుప్త మాట్లాడుతూ కేంద్రంలో మోదీ పాలనలో 370 ఆర్టికల్, పెద్ద నోట్ల రద్దు, రామ మందిర పునర్నిర్మాణం, త్రిబుల్ తలాక్, ఎయిర్పోర్టులు, రైల్వేల ఆధునీకరణ, జాతీయ రహదారుల నిర్మాణం, ఇలా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయన్నారు. మూడో సారి నరేంద్ర మోదీని ప్రధాన మంత్రిని చేయాలన్నారు. సంతోష్, ప్రసాద్, సంపత్ తదితరులు ఉన్నారు.

తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలి



దేవరుప్పుల: పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ఇంటర్‌లో ఇదే తెగువతో పాటుపడి తల్లిదండ్రుల కలల సాకారానికి బాటుల వేసుకోవాలని కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలతో మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థులు కె. ఝాన్సీబాయి, టి. హేమలత, సిహెచ్.యామిని, ఎస్ సుస్మిత, శ్రావ్య, టి.శ్రీనందిని, బి.దీలీప్‌కుమార్, అన్వేష్‌లను ఎన్‌సీసీ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందించారు. ఉపాధ్యాయులు ఖాజా, మహేష్ పాల్గొన్నారు.

‘నమ్మించి వంచించడంలో శ్రీహరి దిట్ట’



మాట్లాడుతున్న రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: నమ్మించి మోసం చేయడంలో, వెన్నుపోటు రాజకీయాల్లో కడియం శ్రీహరి దిట్టని, నయవంచకుడైన కడియంను రాజకీయంగా సమాధి చేయాలని తాజా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మండలంలోని రాఘవాపూర్, ఛాగల్లు, మీదికొండ, కొత్తపల్లి, తాటికొండ, ఇప్పగూడెం, సముద్రాల, రంగరాయగూడెం, కోమటిగూడెం, నమిలిగొండ, పాంనూర్, శివునిపల్లి గ్రామాల్లో బుధవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాల్లో ముఖ్య అతిథిగా హాజరైన రాజయ్య మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్‌గౌడ్, నాయకులు ఆకుల కుమార్, అక్కినపెల్లి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.